# ఎస్‌డీఎంఏకి 54 పోస్టులు మంజూరు

ఈనాడు, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సాధికార సంస్థ(ఎస్‌డీఎంఏ)ను బలోపేతం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఎస్‌డీఎంఏకి 54 పోస్టులు మంజూరు చేస్తూ ఆర్థికశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సాధికార సంస్థకు మేనేజింగ్ డైరక్టర్ స్థాయిలో ఓ ఐఏఎస్ అధికారి ఉంటారు. రాష్ట్ర సర్వీసులకు చెందిన కేడర్ పోస్టుగా ఒక ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఉంటారు. ముఖ్య ఇంజినీర్ స్థాయిలో ప్రాజెక్టు మేనేజర్ ఒకరు, పాలనాధికారి ఒకరు ఇలా పలు పోస్టులు మంజూరయ్యాయి. అలాగే జీఐఎస్ నిపుణులు, తహసీల్దార్లు, అగ్నిమాపకాధికారి, ఎస్ఐ తదితరులను కూడా ఈ సంస్థకు కేటాయించాలని నిర్ణయించారు.